క్లుప్తంగా

నేడు పొదలకూరుకు మంత్రి కాకాణి రాక

పొదలకూరు : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం 3 గంటలకు పట్టణంలోని కేసీఆర్‌ఎస్ కల్యాణ మండపంలో నిర్వహించే కార్యకర్తల సమావేశానికి హాజరవుతారని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పెదమల్లు రమణారెడ్డి గురువారం తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొనాల్సిందిగా సూచించారు.

నేడు కృష్ణపట్నంలో జగనన్న ఆరోగ్య సురక్ష

ముత్తుకూరు : మండలంలోని కృష్ణపట్నం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం జరుగుతుందని స్థానిక వైఎస్సార్‌సీపీ నేత రాగాల వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొంటారన్నారు.

సద్వినియోగం చేసుకోండి

కొడవలూరు : ఐసీడీఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు డీఎంహెచ్‌ఓ డాక్టర్ బ్రిజిత కోరారు. మండలంలోని రామాపురంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషక పదార్థాల ప్రదర్శనను గురువారం ఆమె పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే పోషకాహారం, సలహాలు తీసుకోవడం ద్వారా రక్తహీనత సమస్యను అధికమించవచ్చన్నారు. ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం తహసీల్దార్ రమాదేవి, ఏసీడీపీఓ టి.అరుణ, సూపర్‌వైజర్ పద్మావతి ఉన్నారు.

అన్నిరంగాల్లో మహిళలకు ప్రాధాన్యం


మాట్లాడుతున్న చలపతిరావు

కొడవలూరు : ప్రభుత్వం అన్నిరంగాల్లో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో 'గ్రామ అధికార పునరుద్ధరణ కార్యక్రమం'పై పొదుపు సంఘాలకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. అనంతరం డీపీఎం కామాక్షి మాట్లాడుతూ కుటుంబాల అభివృద్ధికి వెన్నుదున్నుగా నిలిచే మహిళలు గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎంఈఓ జి.వసంత కుమారి, ఏఓ లక్ష్మి, ఏపీఎం ఎస్.రుక్మిణి, సంఘమిత్ర అధ్యక్షురాలు కోటేశ్వరమ్మ, సీసీలు కె.ఉదయ్‌కుమార్, శ్రీదేవి, శోభ, మమత, సుకన్య పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి


మొక్కలు నాటుతున్న అధికారులు, నాయకులు

పొదలకూరు : ప్రతి పౌరుడు దేశభక్తిని పెంపొందించుకోవాలని, ఇందుకోసం మేరీ మిట్టి–మేరీ దేశ్(నా మట్టి–నా దేశం) కార్యక్రమం ఉపయోగపడుతుందని జిల్లా యువకేంద్రం అధికారి మహేంద్రరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురవారం నా మట్టి–నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల నుంచి వచ్చిన మట్టితో మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మీలో పనిచేసి తోడేరు పంచాయతీ సెక్రటరీగా చేస్తున్న మాధవయ్యను వైస్ ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి సన్మానించారు. మహిళా పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. ఎంపీడీఓ నగేష్‌కుమారి, వైస్ ఎంపీపీ సోమా అరుణ, ఎంపీటీసీ సభ్యులు షాకీరా బేగం, జి.లక్ష్మీకల్యాణి, జి.శ్రీనివాసులు, కె.రామిరెడ్డి, సర్పంచ్ చిట్టెమ్మ, ఈఓపీఆర్డీ నరసింహారెడ్డి, నాయకులు అంజాద్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత




కోవూరు : మండల కేంద్రంలోని కోనమ్మతోటలో బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో సజ్జా రాజేశ్వరి అనే వృద్ధురాలు మృతిచెందగా, ఈ విషయం తెలుసుకున్న కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తన తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ట్రస్టు ద్వారా ఆమె కుటుంబానికి రూ.25 వేలు అందిస్తానని ప్రకటించారు. ఈ మేరకు కోవూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో రాజేశ్వరి కుమారుడు ఆనంద్‌కు ఆ నగదును అందజేశారు. నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ టి.పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత ఉన్నారు.


ఇందుకూరుపేట : విశేషాలంకరణలో చాముండేశ్వరీదేవి


మనుబోలు : చండీదేవిగా అమ్మవారు


పొదలకూరు : జయలక్ష్మి అలంకారం


పొదలకూరు : గాయత్రీదేవిగా కన్యకాపరమేశ్వరి


విడవలూరు : అంకమ్మకు గాజుల అలంకరణ

దేవీ దర్శనం.. భక్తుల పరవశం

• గ్రామాల్లో నవరాత్రి శోభ

ఇందుకూరుపేట : దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులను కటాక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని పల్లిపాడులో కొలువైన మీనాక్షి సమేత రామేశ్వర వేణుగోపాలస్వామి ఆలయంలో అమ్మవారు గజలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ నేపథ్యంలో అమ్మవారిని వివిధ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. ఉభయకర్తలుగా గుమ్మడి మస్తానయ్య, అనూరాధ దంపతులు వ్యవహరించారు.

గంగపట్నంలో..

ప్రముఖ పుణ్యక్షేత్రం గంగపట్నంలోని చాముండేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారికి విశేషాలంకరణ చేశారు. ఆలయ అర్చకులు అనిల్‌స్వామి, రామకృష్ణస్వామి, కిశోర్‌స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఉభయకర్తలుగా పంబాల రఘురామిరెడ్డి, రమణమ్మ దంపతులు వ్యవహరించారు.

అమ్మవారికి పల్లకిసేవ

ఇందుకూరుపేటలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అమ్మవారికి పల్లకిసేవ వేడుకగా జరిగింది. ఆలయ అర్చకుడు ఉదయగిరి వెంకటశేషాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా గునుపాటి రమేష్‌రెడ్డి వ్యవహరించారు.

మైపాడులో..

తీరప్రాంత గ్రామమైన మైపాడులో కొలువైన అన్నపూర్ణాంబ సమేత ప్రసన్న విశ్వేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చన, పల్లకిసేవ వైభవంగా జరిగింది. స్థానికుడు వేమిరెడ్డి సురేంద్రరెడ్డి ఉభయదాతగా వ్యవహరించారు. దీంతో గ్రామాల్లో కోలాహలం నెలకొంది.

అంకమ్మతల్లికి గాజుల అలంకరణ

విడవలూరు : నవరాత్రుల సందర్భంగా విడవలూరులోని అంకమ్మ తల్లి దేవస్థానంలో గురువారం అమ్మవారు గాజుల అలంకారంలో దర్శనమిచ్చారు. అర్చకుడు కొర్నా గిరి అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పల్లకిసేవ, అభిషేకం కార్యక్రమం వైభవంగా జరిగింది. గునపాటి వరదారెడ్డి –కల్పన, మడపర్తి వేణుగోపాల్ –మంజుల, దేవళ్ల శ్రీనివాసులురెడ్డి –పద్మ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

రాజరాజేశ్వరి అలంకారంలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : నవరాత్రుల సందర్భంగా జొన్నవాడలోని కామాక్షితాయి ఆలయంలో అమ్మవారు గురువారం రాజరాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి శ్రీసూక్త పారాయణం, దేవీసప్తశతి, దేవీ భాగవత పారాయణం, పుణ్య హవచనం, కలశపూజ, మహానవావరణ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సామూహిక కుంకుమార్చన వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పి.లక్ష్మీసుబ్రహ్మణ్యం నాయుడు, ఈఓ గిరికృష్ణ, భక్తులు పాల్గొన్నారు.



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : జొన్నవాడలో..

నేడు సరస్వతీ అలంకారం

నవరాత్రుల సందర్భంగా జొన్నవాడలోని కామాక్షితాయి అమ్మవారు శుక్రవారం సరస్వతీదేవి అలంకారంలో దర్శనమివ్వనున్నారని ఆలయ చైర్మన్ లక్ష్మీసుబ్రహ్మణ్యం నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా సరస్వతీపూజ, అమ్మవారికి ప్రత్యేకాలంకరణ చేస్తామన్నారు. విద్యార్థులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

జయలక్ష్మి అలంకారంలో అమ్మవారు

పొదలకూరు : పట్టణంలోని శ్రీనివాస లేఅవుట్ శ్రీలక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు జయలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం ఉపాధ్యక్షుడు కోనం చినబ్రహ్మయ్య, ఎం.శ్యాంప్రసాద్, దాసరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రీదేవిగా కన్యకాపరమేశ్వరి

పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా గురువారం గాయత్రి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం లలితనామార్చన, ఖడ్గమాల, త్రిశతి పూజలను నిర్వహించారు. ఉభయకర్తలుగా రాచపూటి ధనుంజయరావు, నరసింహస్వామి వ్యవహరించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ ఆదూరు వెంకట సుబ్బయ్య, సెక్రటరీ రాచపూటి రామలింగయ్య పాల్గొన్నారు.

➡ పట్టణంలోని కామాక్షి సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున అభిషేకాలు జరిగాయి. మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. రామలింగేశ్వరస్వామికి రుద్రాభిషేకం జరిగింది. దేవస్థానం ప్రధాన అర్చకుడు ప్రసాద్‌స్వామి, కుమార్‌స్వామి పాల్గొన్నారు.

చండీదేవి అలంకారంలో..

మనుబోలు : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మనుబోలు కోదండరామపురంలోని పోలేరమ్మ ఆలయంలో అమ్మవారు గురువారం చండీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకుడు శ్రీనివాసులు అమ్మవారికి చండీదేవి అలంకారణ చేసి మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం, పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉభయకర్తలుగా అక్కుపల్లి చాముండేశ్వరి దంపతులు వ్యవహరించారు.

ఆక్వా రంగానికి పెద్దపీట

• ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు: ఆక్వా రంగానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని తన నివాసంలో ట్రాన్స్‌కో, మత్స్యశాఖ, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులతో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ఆక్వా రైతులకు రూ.1.5 సబ్సిడీపై యూనిట్‌ను అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, ఇందుకూరుపేట కో ఆపరేటివ్ చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, విడవలూరు జెడ్పీటీసీ సభ్యుడు తుమ్మల లక్ష్మయ్య, గూడూరు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రసన్నకుమార్‌రెడ్డి

ఫుట్‌బాల్ టోర్నీ విజేత విశాఖ

ముత్తుకూరు: ముత్తుకూరుకు సమీపంలోని గోపాలపురం అదానీ వరల్డ్ స్కూల్‌లో ఈ నెల 16వ తేదీన మొదలైన 2023–24 సీబీఎస్‌ఈ క్లస్టర్–7 అండర్–19 జోనల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఫైనల్స్ గురువారం ముగిశాయి. విశాఖపట్నం నేవీ చిల్డ్రన్ స్కూల్ జట్టు చాంపియన్‌గా నిలిచింది. రాజమండ్రి శ్రీసత్యసాయి గురుకుల్ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆర్‌కే పురం ఆర్మీ పబ్లిక్ స్కూల్ తృతీయ స్థానం సాధించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 1,000 మందికిపైగా విద్యార్థులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. విజేతలకు అదాని కృష్ణపట్నం పోర్టు అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ, జిందాల్ పవర్‌ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావులు ట్రోఫీలు అందజేశారు. పోర్టు హెచ్‌ఆర్ హెడ్ విల్సన్, పోర్టు సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కర్, రామానంద్ యాదవ్ పాల్గొన్నారు.



2024లో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయం


సభకు హాజరైన మహిళా గృహసారథులు, కన్వీనర్లు


మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

• రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ముత్తుకూరు : 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తిరిగి గెలుపొందడం, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని రాష్ట్ర వ్యవసాయ–సహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ముత్తుకూరులో గురువారం సాయంత్రం 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో భాగంగా గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో జరిగిన సభలో మంత్రి ప్రసంగించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులు, మహిళలు, ఎస్టీ, ఎస్సీ, బీసీలు, కార్మికులు, యువకులు, విద్యార్థులు.. ఇలా అన్నివర్గాలకు సంక్షేమం అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ధైర్యంగా సంక్షేమం–అభివృద్ధి పథకాలను వివరిస్తున్నామంటే ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలే కారణమన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాం కాబట్టే వచ్చే ఎన్నికల్లో విజయం పట్ల ధీమాగా ఉన్నామన్నారు. చంద్రబాబు జైల్లో ఉంటే, వైఎస్ జగన్ జనంలో ఉన్నారన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. 2024లో తిరిగి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జెండా మోసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు.

సోమిరెడ్డికి మళ్లీ ఓటమి తప్పదు

రాబోయే ఎన్నికల్లో సర్వేపల్లిలో సోమిరెడ్డికి మళ్లీ ఓటమి తప్పదని మంత్రి కాకాణి అన్నారు. 'సోమిరెడ్డి జీవితం–సర్వేపల్లి దోపిడీకి అంకితం' అనే నినాదం ఆయనకు సరిపోతుందని ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు కోడూరు కల్పలత, పార్టీ మండల అధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నెల్లూరు శివప్రసాద్, నాయకులు మునుకూరు రవికుమార్‌రెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, కె.లక్ష్మణరెడ్డి, పోలిరెడ్డి చిన్నపరెడ్డి, మునుకూరు జనార్దనరెడ్డి, కాకి మస్తానమ్మ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

• వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు : ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. పొదలకూరు మండలం వావింటపర్తి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గురువారం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తూ పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామస్తులు బయటకు వెళ్లకుండా ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్య సురక్ష శిబిరానికి హాజరైన రోగులతో మంత్రి మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్ పెంచలయ్య, జిల్లా ఉద్యానాధికారి సుబ్బారెడ్డి, మైక్రో ఇరిగేషన్ పీడీ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ నెట్టెం కృష్ణంనాయుడు, భాస్కర్‌నాయుడు, మాల్యాద్రి పాల్గొన్నారు.

పేదలందరికీ ఆరోగ్యం


మనుబోలు : పేదలందరికీ వైద్యసేవలను అందుబాటులోకి తెచ్చి వారి ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బద్దెవోలు సర్పంచ్ ఉగ్గుమూడి శశికుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని బద్దెవోలు జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గురువారం నిర్వహించారు. వైద్యులు సుబ్బరాజు, గేయ పూజిత, అమని, వేమయ్య, వెంకటేశ్వర్లు, వెంకటలక్ష్మి రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఎంపీడీఓ ప్రసాద్, ఏఓ రవికుమార్‌రెడ్డి, ఈఓపీఆర్డీ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైద్యానికి అధిక ప్రాధాన్యం

తోటపల్లిగూడూరు : రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. పొట్లపూడి ప్రాథమికోన్నత పాఠశాలలో పొట్లపూడి, విలుకానుపల్లి గ్రామాలకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు గురువారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఇందులో భాగంగానే సురక్ష క్యాంప్‌లను నిర్వహిస్తోందన్నారు. శిబిరంలో 546 మంది వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఎంపీడీఓ హేమలత, ఈఓపీఆర్డీ నారాయణరెడ్డి, సర్పంచ్ చిల్లకూరు ప్రసూనమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే లక్ష్యం

ఇందుకూరుపేట : పేదల ఆరోగ్యమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి అన్నారు. మండలంలోని మైపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఇందులో ఆమె పాల్గొని, మాట్లాడారు. అనంతరం పీహెచ్‌సీ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ కె.నాగేంద్రబాబు, సర్పంచ్ వెంకయ్య, ఎంపీటీసీ రమణయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీహరికోట ప్రసాద్ పాల్గొన్నారు.


పొదలకూరు : రోగులకు కేస్‌షీట్లను అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ముంగిటకే వైద్యం

ముత్తుకూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదల ముంగిటకే విలువైన వైద్యసేవలు అందుతున్నాయని ఎంపీపీ గండవరం సుగుణ అన్నారు. మండలంలోని మల్లూరు సచివాలయంలో ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ గురువారం జరిగింది. దీనిని సర్పంచ్ బూదూరు లక్ష్మితో కలిసి ఆమె ప్రారంభించారు. వైద్య నిపుణులు హర్షిత, వినీల, సునీల్ కుమార్, కృష్ణచైతన్య వారి సిబ్బంది కలిసి 309 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నాయకులు దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ రాజారామరెడ్డి, కొండారెడ్డి, రంగనాథ్, ఎంపీడీఓ ప్రత్యూష, సూపరింటెండెంట్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

విశేష స్పందన

కొడవలూరు : మండలంలోని రామాపురంలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. వివిధ ఆరోగ్య సమస్యలపై 360 మంది, కంటి సమస్యలపై 80 మంది పరీక్షలు చేయించుకున్నారు. వైద్య నిపుణులు రాజేష్‌రెడ్డి, మనీష్, శశికళ, పీహెచ్‌సీ వైద్యులు రామకృష్ణ, బాలచంద్రబాబు, కావ్య, లత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కంటి అద్దాలను అందజేశారు. తహసీల్దార్ ఈ.రమాదేవి, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఈఓపీఆర్డీ డేవిడ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, విజయ డెయిరీ డైరెక్టర్ సునీల్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ కృష్ణమ్మ, ఏఎంసీ డైరెక్టర్ అమరావతి పాల్గొన్నారు.

పడుగుపాడులో..

కోవూరు : మండలంలోని పడుగుపాడు రెండో సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఏపీబీ సభ్యుడు నిరంజన్‌బాబురెడ్డి, ఎంపీపీ టి.పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీడీఓ శ్రీహరి, మండల సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, సర్పంచ్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


ముత్తుకూరు : మల్లూరులో మందుల కిట్ అందజేత


కొడవలూరు : రామాపురం ఆరోగ్య సురక్షలో కంటి అద్దాల పంపిణీ


ఇందుకూరుపేట : మైపాడులో..


తోటపల్లిగూడూరు : సురక్ష క్యాంపును పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


మనుబోలు : బద్దెవోలులో..

భక్తులకు ఉచిత వైద్యసేవలు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : జొన్నవాడలోని మల్లికార్జున సమేత కామాక్షితాయి ఆలయంలో గురువారం నారాయణ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. భక్తులకు బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లక్ష్మీసుబ్రహ్మణ్యం నాయుడు, ఈఓ గిరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమం ప్రారంభం

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని రేబాల పంచాయతీ కొత్తూరు గ్రామంలో ఆశాదీప్ అనాథాశ్రమాన్ని సర్పంచ్ భాగ్యలక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాథలు, వృద్ధుల కోసం ఇలాంటి ఆశ్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆశ్రమ నిర్వాహకుడు బత్తల శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



కోవూరు : ఇందుకూరుపేట వ్యవసాయశాఖ ఏడీ రాజ్‌కుమార్ ఉత్తమ క్షేత్ర విస్తరణాధికారిగా ఎంపికై హైదరాబాద్‌లో అవార్డు అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన్ను కోవూరులో డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి సన్మానించారు.